## రైతులకు అండగా ఉంటాం..

-వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ పి.సతీష్

**షాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:**

వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు తీసుకువచ్చేందుకు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వ్యవసాయశాఖ శాస్త్రవేత్త డాక్టర్ పి.సతీష్ అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని రేగడిదోస్వాడ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సలహాలు సూచనలు అందజేసి మాట్లాడారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు పొందాలన్నారు. విత్తనాల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మేలురకం విత్తనాలను ఎంపిక చేసుకుని అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయశాఖ విస్తరణ అధికారిని శ్వేత, వ్యవసాయ పరిశోధన విద్యార్థి ప్రవీణ్‌కుమార్, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ మల్లేశం, రైతులు ప్రవీణ్ మైసయ్య, వెంకటయ్య, సత్యనారాయణగౌడ్, అశోక్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## తమిళనాడు ముఖ్యమంత్రిని కలిసిన బిసి యువ నాయకుడు

**శంకర్‌పల్లి, జూన్ 6, ప్రభాతవార్త:**

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్‌ను శంకర్‌పల్లికి చెందిన బిసి యువ నాయకుడు కలివేముల మధు చెన్నైలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ణ, కుల, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కొరకు సిఎం స్టాలిన్ చేస్తున్న కార్యక్రమాలు దేశానికే ఆదర్శమన్నారు. ఇలాంటి నాయకులు దేశానికి అవసరమని, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరికీ స్టాలిన్ నాయకత్వం శక్తినిస్తుందన్నారు. సిఎం స్టాలిన్ తనకు తండ్రి అయిన స్వర్గీయ తమిళనాడు మాజీ సిఎం కరుణానిధి జీవితచరిత్ర పుస్తకాన్ని జ్ఞాపికంగా ఆటోగ్రాఫ్ చేసి ఇవ్వడం చాలా గొప్ప విషయమని కొనియాడారు.

## భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



రెవెన్యూ సదస్సులో ధరకాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**కొడంగల్, జూన్ 6, ప్రభాతవార్త:**

భూసమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. శుక్రవారం కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో నిర్వహించిన రెవెనూ్య సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ పాల్గొన్నారు. రెవెన్యూ సదస్సుకు హాజరై రైతులతో భేటీ అయ్యి, వారు ఎదుర్కొంటున్న భూసంబంధిత సమస్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్‌డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు. సరిపడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా ఎంట్రీ చేయాలని అన్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు ఆస్కారం కల్పించకూడదని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత రెవెనూ్య అధికారులను సంప్రతించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. భూరికార్డులలోని వివరాలను పక్కాగా సేకరిస్తూ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూసమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం నూతన ఆర్‌ఓఆర్ చట్టం అమలులోకి తెచ్చిందన్నారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్ణీత గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. సమయపాలన పాటిస్తూ అర్జీలు స్వీకరించాలని రెవెన్యూ బృందాలను ఆదేశించారు. భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించి భూభారతి చట్టంలో పొందుపర్చిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు మార్గనిర్దేశం చేశామని ఈసందర్భంగా రైతులకు తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని భూసమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ నవీన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి ద్వారా సమస్యల పరిష్కారం

-ఆర్డీవో వాసుచంద్ర



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో వాసుచంద్ర

**చౌడపూర్, జూన్ 6, ప్రభాతవార్త:**

చౌడపూర్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో శుక్రవారం ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సుకు ఆర్డిఓ వాసుచంద్ర హాజరయ్యారు. గ్రామంలోని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూభారతి చట్టంతో భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఏ సందేహాలున్నా తహసీల్దార్ కార్యాలయంలో సంప్రతించాలని ఆర్డిఓ తెలిపారు. రెవెన్యూ సిబ్బంది, గిర్దావర్ లింగప్ప తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన, హోమం



బొడ్రాయి ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, జూన్ 6, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లో శుక్రవారం నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్ఠాపన ఘనంగా జరిగింది. అర్చకుల మంత్రోచ్చారణాల మధ్య బొడ్రాయి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హోమం, ప్రతిష్ఠాపన పూజలు నిర్వహించారు. బైండ్ల పూజారులతో యంత్రప్రతిష్ఠ, విగ్రహప్రతిష్ఠ, బలిహారణం, పూర్ణాహుతి, పండితసన్మానం, మహదాశీర్వచనం, మంగళహారతి, అనంతరం అన్నప్రసాద వితరణ గావించారు. గురువారంరాత్రి డప్పుశబ్దాల మధ్య గ్రామంచుట్టూ పొత్తి పోయుట నిర్వహించారు. శనివారం ఆడపడచులద్వారా జలాభిషేకం, పూజాదికాలు, ఒడిబియ్యం పోస్తారని తెలిపారు. ఈసందర్భంగా విచ్చేసిన నాయకులను నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. శనివారం సాయంత్రం కంఠమహేశ్వరస్వామి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్యయాదవ్, బోడుప్పల్, పీర్జాదిగూడ మాజీ మేయర్లు తోటకూర అజయ్‌యాదవ్, జక్క వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పిటిసి మంద సంజీవరెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్ గౌడ్, కీసరగుట్టడైరక్టర్ సగ్గు అనిత, మాజీ సర్పంచులు ఏనుగు కావేరి మచ్చే ందర్‌రెడ్డి, దొంకెన బిక్షపతిగౌడ్, పెద్దొళ్ల రమేశ్, వరిగంటి వెంకటేశ్‌గౌడ్, కొంతం వెంకట్‌రెడ్డి, వంగూరి శివశంకర్, మాజీ ఎంపిటిసి ఏనుగు లక్ష్మారెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ మాజీ డైరక్టర్ పన్నాల కొండల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఎలసాని అయిలయ్యయాదవ్, సొసైటీ మాజీ డైరక్టర్ పన్నాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బొడిగె శ్రీనివాస్‌గౌడ్, కంచర్ల వెంకట్‌రెడ్డి, గొంకెన శంకర్‌గౌడ్, జగదీష్, నాయకులు పన్నాల ప్రతాపరెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, కవాడి మాధవరెడ్డి, వామన్‌రెడ్డి, సల్మాన్‌ఖాన్, లింగస్వామి, ఉత్సవకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

-ఎంఈవో విజయ రామారావు

**దుద్యాల్, జూన్ 6, ప్రభాతవార్త:**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలసంఖ్య ను పెంచుటకొరకు మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో గ్రామసభ ను నిర్వహించి నట్లు ఎంఈవో విజయరామారావు తెలిపారు. గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు విద్యార్థుల ప్రవేశాల ు పెంచుటకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడివో మహేష్‌కుమార్, ఏఏపి చైర్మన్, అంగన్వాడీ టీచర్స్, ఉపాధ్యాయులు రవీందర్‌గౌడ్, మల్లప్ప, రవినాయక్, మహిళా సంఘాల సిసి సంజీవ్‌కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ గౌతం

**శామీర్‌పేట్, జూన్ 6, ప్రభాతవార్త:**

భూసమస్యల శాశ్వతపరిష్కారంకోసం ప్రభుత్వం నూతనంగాప్రవేశపెట్టిన భూభారతిచట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూసదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకలెక్టరు గౌతం అన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరిజిల్లా మూడుచింతలపల్లి మండలం జగన్‌గూడ గ్రామంలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చినవారి దరఖాస్తులను కలెక్టరు నేరుగా పరిశీలించి వివరంగా వారికి సమాధానాలు ఇచ్చారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. సదస్సు నిర్వహణకోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. రైతులు అందించిన దరఖాస్తులను, సిబ్బంది పనితీరును పరిశీలనజరిపి, అధికారులకు పలు సూచనలుచేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూసంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ధరణిలో పెండింగ్ ఉన్నవా, లేవా అని ముందుగా అడిగి తెలుసుకుని, ధరణిలో పెండింగ్‌లో ఉంటే ధరణిలో ఉన్న నంబరు ఆదరఖాస్తుపై వేసి ఆన్‌లైన్ లోనే వాటిని పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్నవాటిని తహసీల్దార్ దృష్టికితెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం నర్సంపల్లిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును కూడా పరిశీలించారు. సదస్సులో కలెక్టరు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు.



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం

ఈసదస్సులో కీసర ఆర్డిఓ ఉపేందర్‌రెడ్డి, జిల్లా అగ్రికల్చర్ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ నర్సింహులు, తహసీల్దార్ నర్సింహారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# మెరుగైన భృతికోసం కూలీల వలసలు

### గిట్టుబాటు కూలీ కోసమేనంటున్న కూలీలు



చిట్టిగిడ్డ రైల్వేస్టేషన్ వద్ద రైలుదిగిన వలసకూలీలు

**నవాబుపేట, జూన్ 6, ప్రభాతవార్త:**

మండలంలో వ్యవసాయ పనులు ముందుకు సాగాలంటే వలస కూలీలే దిక్కయ్యారు. ఈ నేపథ్యంలోనే రుక్మాపూర్‌రైల్వేస్టేషన్ టూ చిట్టిగిడ్డ రైల్వేస్టేషన్‌లు కూలీలకు అడ్డాగా మారాయనడం అతిశయోక్తికాదు. నిత్యం రుక్మాపూర్ రైల్వేస్టేషన్ నుండి ఉదయం 7 గంటలకు మండల పరిధిలోని చిట్టిగిడ్డ రైల్వేస్టేషన్‌కు చేరుకునే ప్యాసింజరు రైలుకు కూలీలు వ్యవసాయ పనులకోసం చేరుకుంటారు. అప్పటికే రైల్వేస్టేషన్‌కు కూలీల అవసరం ఉన్న రైతులు చేరుకుని వారికి అవసరమైనంత మంది కూలీలను వారు ఏర్పాటుచేసుకున్న వాహనాల ద్వారా ఆయాగ్రామాలకు తరలించి వ్యవసాయ పనులకు పురమాయిస్తారు. ఈనేపథ్యంలో రైతులకు కూలీల కొరత తీరుతోంది. స్థానికంగా కూలీల కొరత ఉండటంతో రైతులు వలస కూలీలను నమ్ముకుని వ్యవసాయపనులు చక్కబెట్టుకుంటున్నారు. మండలంలో ఆరుగాలం వ్యవసాయ పనులు అందుబాటులో ఉండటంతో కూలీలు కూడా ఆరుగాలం ఇక్కడకు పనులకోసం నిత్యం రైలుమార్గం ద్వారా చేరుకుని ఉపాధి పొందుతున్నారు. వలస వచ్చే కూలీలకు స్థానికంగా కూలీ రేటు గిట్టుభాటుకాదని ఈనేపథ్యంలోనే మండలంలోని ఆయాగ్రామాలకు కూలీకోసం కొన్ని సంవత్సరాలుగా వస్తూ జీవిస్తున్నామని పలువురు కూలీలు తెలిపారు. ముందుగా మహిళా కూలీలే పనికోసం వచ్చేవారమని క్రమేపీ పురుషులు కూడా వస్తున్నారని దీంతో భార్యాభర్తలకు ఉపాధి లభిస్తోందని చెప్పారు. తెల్లవారుజామున నిద్రలేచి వడివడిగా సిద్ధమై సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకుంటామని రైలు ఆలస్యమైనా ఫర్వాలేదని రైలు వెళ్ళిపోతే ఆరోజు కూలీ పోతోందని అది తీవ్ర ఇబ్బందిగా ఉంటుందని ఈనేపథ్యంలోనే సమయాలను కూలంగా మసులుకుంటామని వారన్నారు. స్థానికంగా వరినాట్ల సమయంతోనే చేతినిండా పని లభిస్తుందని రోజుకూలీ కాకుండా గుత్త పట్టుకుని నాట్లువేయడంతో కూలీ గిట్టుబాటవుతుందని అన్నారు. దీంతో నాట్ల సమయంలో పరుగు పరుగున కాకుండా కొంత నిదానంగా పనులకు వెళతామని అన్నారు. నాట్ల సమయంలో కూడా అందరికీ కూలీ లభించడం గగనమేనని ఈ సమయంలో కూడా ఇక్కడికి కూలీలు వస్తుంటారని చెప్పారు. ఇక్కడ ఒక్కరోజు కూలీ రూ.500 పైనే గిట్టుబాటవుతుందని పలువురు కూలీలు తెలిపారు. ఆరుగాలం పనిలభించడంతో కుటుంబాలను పోషించుకుంటున్నామని కూలీ డబ్బులు కూడా సాయంత్రం పని ముగిసినవెంటనే రైతులు చెల్లిస్తారని రోజువారిగా కూలీ డబ్బులు చేతికి అందడంతో అత్యవసరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కొన్ని సందర్భాల్లో కూలీ లభించక తిరిగి వెళ్ళిపోతామని ఆరోజంతా దిగులుగానే గడుస్తుందని అన్నారు. కొందరు రైతులు సెల్‌ఫోన్ ద్వారా కూడా కూలీల అవసరాన్ని తెలియజేస్తారని ఈనేపథ్యంలో కూలీకోసం వేచి చేడాల్సిన అవసరం ఉండదని నేరుగా పని ప్రదేశానికి చేరుకుని ఆరోజు పని ముగించుకుని సంతోషంగా వెళతామని అన్నారు. ఇదిలా ఉండగా స్థానికంగా కూలీల కొరతపై రైతులు కొందరు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేశారు. స్థానికంగా ఉన్న కూలీల కొరత కారణంగా ఉన్న కూలీలు సమయపాలన పాటించడంలో కొంత వెనకబడి ఉన్నారని స్థానికులుకావడంతో వారిని మందలించే సాహసం చేయడానికికూడా ఇబ్బందిగా ఉంటుందని రైతులు అన్నారు. గతంలో కూలీ పనులు చేసేవారు భూములను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేయించడంతో కూడా కొంత కూలీలకొరత ఏర్పడిందని వారు భావిస్తున్నారు. పెద్ద, చిన్నకారు రైతులు వ్యవసాయంపై ఆసక్తి చూపడం లేదని సమయానికి కూలీలు లభించకపోవడం, కూలీ రేట్లు అధికంకావడం, ఇంట్లో వారెవ్వరు వ్యవసాయ పనులకు రాకపోవడంతో వారు వ్యవసాయం చేయడానికి వెనకడుగు వేయడం ఇతరత్రా పనులు, వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకోవడం, పిల్లల చదువుల నిమిత్తం పట్టణాలల్లో నివాసం ఉండటం లాంటి కారణాలతో పెద్ద, చిన్నకారు రైతులు భూములను కౌలుకు ఇవ్వడంతో స్థానికంగా కూలీలుగా ఉన్న వారు ఆ భూముల్లో వ్యవసాయం చేయడం, కూలీల పిల్లలు కూడా గతంలోలాగా తల్లిదండ్రులతోపాటు పొలం పనులకు వెళ్ళడం లేదు. పాఠశాలలకు వెళ్ళి చదువుకోవడంతో స్థానికంగా కూలీల కొరత ఏర్పడిందని రైతులు భావిస్తున్నారు. భవిష్యత్తులో మరింతగా కూలీల కొరత ఏర్పడనుందని వారు జ్యోస్యం చెబుతున్నారు. ఇదిలా ఉండగా వ్యవసాయ పనులనే కాకుండా కూలీల కొరత అనేది నిర్మాణం, తదితర పనులపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతున్న నేపథ్యంలో ఈపనులకు సహితం ఇతర రాష్ట్రాల వారు నిర్మాణ రంగంలో వలసలు వచ్చి పనులు చేస్తున్నారు. ముఖ్యంగా ఇళ్ళ నిర్మాణాలను గతంలో ఆంధ్రప్రదేశ్‌కి చెందినవారు మేస్త్రీలుగా పనిచేసేవారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారు స్వంతప్రాంతాలకు వెళ్ళిపోవడంతో నిర్మాణపనులకోసం కొంతఇబ్బంది ఎదురైయింది. క్రమేపీ తెలుగేతర ప్రాంతాలనుండి నిర్మాణ రంగంలోకి వలసలు ప్రారంభం కావడంతో ఆ లోటు తీరిపోయింది. ప్రస్తుతం వలస కూలీలతోనే ఇక్కడ పనులు చక్కబెట్టుకుంటున్న పరిస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు.

## భూభారతి సదస్సులు - ప్రజల వద్దకే రెవెన్యూ సేవలు

-జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**కొత్తూరు, జూన్ 6, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ చట్టం భూభారతి రెవెన్యూ సదస్సులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పాల్గొన్నారు. మండలపరిధిలోని మల్లాపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును కలెక్టర్ నారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..భూభారతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే ఉద్దేశ్యంతో ఆయాగ్రామాల్లో సదస్సులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. కొత్త రెవెన్యూ చట్టం భూభారతిపై అవగాహన కల్పించడంతోపాటు పైసా ఖర్చు లేకుండా భూసమస్యల తక్షణ పరిష్కారానికి సదస్సులు వేదికకానున్నాయని వివరించారు. గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించడంతో పాటు సర్వేయర్ల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు కొనసాగుతుందన్నారు. భూభారతి సదస్సులు ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు గ్రామాలకే వస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో సరిత, ఇన్‌స్పెక్టర్ నరసింహ్మారావు, డిప్యూటీ తహసీల్దార్ జంగయ్య, ఆర్‌ఐ రాంబాబు, రెవెన్యూశాఖ అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న నారాయణరెడ్డి

## మున్సిపల్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 6, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ పరిధిలోని విలీనగ్రామమైన ముత్వెల్లిగూడలో ఒక్క ఇంటికి పర్మిషన్ తీసుకుని మూడు నాలుగు ఇళ్లను నిర్మించడమే కాకుండా రోడ్డును ఆక్రమించి ఇళ్లనిర్మాణం చేపట్టినా సంబంధిత మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మున్సిపల్ వార్డు ఆఫీసర్‌నుండి మున్సిపల్ కమిషనర్ వరకు కాసులకు కక్కుర్తిపడటంతో అందినకాడికి దండుకుని అక్రమార్కులకు అండగానిలుస్తున్నారు. మున్సిపల్‌పరిధిలో ఇప్పటికే ప్రభుత్వ, ప్రయివేటు భూములతోపాటు పార్కుస్థలాలు అన్యాక్రాంతమౌతున్నా ఇటు రెవెన్యూ అటు మున్సిపల్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన పోచారం మున్సిపల్‌కమిషనర్ అక్రమ నిర్మాణదారులకు అండగా ఉంటూ వారినుండి అందినకాడికిదండుకొని చోద్యం చూస్తున్నారు. పోచారంమున్సిపల్ కాచవానిసింగారం ముత్వెల్లిగూడలో సర్వేనెంబర్లు 1,82లలో భూయాజమానులకు సరిహద్దువివాదం కొనసాగుతుండగానే ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇస్తున్నారు. ఓవ్యక్తి ఏకంగా 12ఫీట్ల సిసి రోడ్డు ఉండగా అందులో కొంత ఆక్రమించి ఇళ్ల నిర్మాణం చేపట్టగా మున్సిపల్ అధికారులు అడ్డుకోవడం లేదు. ఇక్కడ దాదాపు 30ఫీట్ల రోడ్డు ఉండాలి. అందులో 12 ఫీట్ల సిసి రోడ్డు వేశారు. ఉన్న సిసి రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టారు. ఈవిషయమై స్థానిక వార్డు అధికారితోపాటు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చినా ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 30ఫీట్ల రోడ్డు ఉండాల్సిన చోట సదరు భవన నిర్మాణదారుడు ఎలాంటి అనుమతి లేకుండానే సెల్లార్ తవ్వి, రోడ్డును ఆక్రమించి ఇంటినిర్మాణం చేపట్టాడు. ఇదేసర్వేనెంబరులో సర్వేనెంబర్ల సరిహద్దు వివాదం భూయాజమానుల మధ్యన నెలకొని ఉండగా మున్సిపల్ అధికారులు ఏమాత్రం సెట్‌బ్యాక్ కాకుండానే ఒక ఇంటినిర్మాణానికి అనుమతి ఇవ్వగా సదరుబిల్డరు మూడు ఇళ్లనిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పోచారం మున్సిపల్ పరిధిలో అనుమతులులేకుండానే ఇంటినిర్మాణాలు, పార్కుస్థలాల్లో ఇళ్లనిర్మాణాలు చేపట్టడం, ఏకంగా ప్రభుత్వభూమిలో ఇంటినిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం ఇక్కడి అధికారులకే చెల్లిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి పోచారం మున్సిపల్‌లో జరుగుతున్నా అక్రమనిర్మాణాలపై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.



సిసి రోడ్డుపై ఆక్రమ ఇంటినిర్మాణం

## పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



భవననిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**దుద్యాల్, జూన్ 6, ప్రభాతవార్త:**

ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల్లో భాగంగా చేపడుతున్న నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం దుద్యాల్ మండల పరిధిలోని హకీంపేట్‌లో చేపడుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ, పులిచెర్లకుంట తాండ రోడ్డు, గౌరారం నుండి లగచర్ల రోడ్డు పనులు జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభివృద్ధి పనుల విషయంలో నాణ్యతలో రాజీ పడవద్దని, పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్‌తో పాటు కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, పంచాయతీ ఈఈ సత్యనారాయణరెడ్డి, డిఈ సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాతంరాయిలో బడిబాట ర్యాలీ



బడిబాట ర్యాలీలో అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

**శంషాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:**
బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాతంరాయి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈసభలో బడి ఈడుగల విద్యార్థులు అందరినీ ప్రైవేటు పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు అందరినీ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చేర్పించాలని కోరుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ విద్యాసంవత్సరం నుంచి పాఠశాలలో కంప్యూటర్ విద్యనుకూడా నేర్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా విద్యాశాఖకార్యదర్శి డాక్టర్ యోగితారానా సాతంరాయి ఉన్నతపాఠశాలకు 4 అదనపుతరగతి గదులు. ప్రాథమిక పాఠశాలకు అదనపుతరగతిగదిని మరుగుదొడ్లనిర్మాణం పెయింటింగ్‌ను వేయుటకు దాదాపు రూ.93లక్షల మంజూరు అయ్యాయి. దాదాపు ఇప్పటివరకు 22మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో నమోదుకావడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలకు వెళ్తున్న ఎనిమిదిమంది విద్యార్థులు కూడా ప్రభుత్వ పాఠశాలకు రావడానికి అంగీకరించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ పోతుగంటి సునీత దయానంద్,మాజీఎంపిటిసి జల్పల్లి నరేందర్, ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీరెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణయ్య, నరసింహారావు, లక్ష్మణ్‌నాయుడు సరిత, పల్లవి, అక్బర్, భీమయ్య, లియాకత్ నవాజ్, ఉమాదేవి, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాలయాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి
**-ఇంచార్జ్ ఎంపిడివో కిష్టయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న ఇంచార్జ్ ఎంపిడివో కిష్టయ్య

**కేశంపేట, జూన్ 6, ప్రభాతవార్త:**
విద్యాలయాలు కళాశాలలు పునఃప్రారంభం అవుతున్న సందర్భంగా అన్ని వసతులు సక్రమంగా, పరిశుద్ధంగా ఉండేవిధంగా చూడాలని ఇన్చార్జ్ ఎంపిడివో కిష్టయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం సమావేశం మందిరంలో మండలంలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులతో సమీక్షాసమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలపరిధిలోని పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో, హాస్టల్లో దుమ్ము, ధూళి లేకుండా పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని అన్నారు. ప్రతి పాఠశాల, కళాశాల, హాస్టల్స్, అంగన్వాడీ భవనాలు శుభ్రపరచాలని అన్నారు. తరగతిగదుల్లో గోడలు, పైకప్పు దులిపి మంచినీటితో గదులను కడిగి భవనాల చుట్టుపక్కల చెత్తాచెదారం లేకుండా, పిచ్చిమొక్కలను తొలగించి టేబుళ్లు, కుర్చీలపై దుమ్ము లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అన్ని విద్యాసంస్థల్లో వాటర్ ట్యాంకులను శుద్ధిపరచి బ్లీచింగ్‌పౌడర్ వేయాలని అన్నారు. విద్యాసంస్థలలో ఎలక్ట్రిసిటీ ఇబ్బందులు లేకుండా లైట్లు, ఫ్యాన్లు, సక్రమంగా పనిచేసేవిధంగా ముందస్తుగాసరిచూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఏవి ఎలక్ట్రిసిటీ ఏఈ పంచాయతీ కార్యదర్శులు ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## దుకాణదారులకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి
**-మునిసిపల్ కమిషనర్ బలరాంనాయక్**



తడిపొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు

**కొడంగల్, జూన్ 6, ప్రభాతవార్త:**
మున్సిపల్ పరిధిలోని దుకాణదారులు, హోటల్ యజమానులు విధిగా ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ తెలిపారు. శుక్రవారం తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డులో తడి, పొడి చెత్త, హోమ్ కంపోస్ట్‌పై అవగాహన సదస్సు స్థానిక ప్రజలు, సెల్ఫ్ ఎంప్లాయ్ గ్రూపు సభ్యులతోటి నిర్వహించారు. అలాగే పట్టణంలోని హోటల్స్, రెస్టారెంట్‌లు, బేకరీషాప్స్, స్వీట్‌షాప్‌ల యజమానులు తమ దుకాణాలకు సంబంధించి మున్సిపల్ నుండి ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని నోటీసులు అందజేసి, మంచి పరిశుభ్రత నాణ్యత పాటించాలని సూచించారు. లేనిపక్షంలో జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీరు భరత్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్వెల్లిలో బడిబాట కార్యక్రమం



అత్వెల్లిలో ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాట కార్యక్రమం

**మేడ్చల్, జూన్ 6, ప్రభాతవార్త:**
ప్రభుత్వపాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని అత్వెల్లిలోని ఉన్నతపాఠశాల దత్తత అధ్యక్షుడు నారెడ్డి నందారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మేడ్చల్ మున్సిపల్‌పరిధిలోని అత్వెల్లిగ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైనవిద్య ఉంటుందని ఈసంవత్సరం పదోతరగతిలో మంచిఫలితాలు సాధించడం అభినందనీయమని అన్నారు. ఇకముందు కూడా ఇదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతంచేసే దిశగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి సభ్యులు శైలజహరినాథ్ మాట్లాడుతూ తల్లిదండ్రులందరూ ప్రభుత్వపాఠశాలల్లోనే తమపిల్లల్ని చేర్పించాలని ప్రభుత్వపాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమ్‌దాస్, బాబు, ఈశ్వర్, ఉపాధ్యాయులు గడప నవీన్, వసీం, శ్రీనివాస్, రీతు, రంగారావు, ప్రభాకర్, స్వరూప రాణి, సోనీ, మంజుల, హరీష్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**-ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే శంకర్

**జిల్లేడు చౌదరి గూడెం, జూన్ 06, ప్రభాతవార్త:**
సమాజంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలం రావిర్యాల గ్రామ పంచాయితీ పరిధిలోని వీరసముద్రంలో నూతనంగ నిర్మించి ప్రారంభించిన సీతారామస్వామి, శివలింగం, ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ గ్రామ ప్రజలందరు ఐక్యంగా ఉండి గ్రామంలో నూతన దేవాలయం నవగ్రహ, నాభిశిలవిగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. గ్రామంలో అందరూ కలిసికట్టుగా ఉంటే గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామంలో దేవాలయాలు నిర్మించుకోవడంవల్ల అందరు ఐక్యంగా ఉండడంతో పాటు సుఖసంతోషాలతో మెలుగుతారని అన్నారు. ప్రజలందరిపై ఆదేవుడిదయ కృపకటాక్షాలు ఉండాలని ఆయన వేడుకున్నారు.

### ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్, గుర్రంపల్లి తదితర గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమి పూజ చేశారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజురు చేస్తుందని అన్నారు. గ్రామంలోనిప్రజలు ఎలాంటి అపోహలకు పోవద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వమని అన్నారు.

### రావిర్యాల ప్రభుత్వ పాఠశాల సందర్శన
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని ఎమ్మెల్యేకు సూచించారు. దీనికి ఆయన సానుకులంగా స్పందించి అదనపు తరగతిగదుల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు.
కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. మార్కెట్‌కమిటీ డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్, ఆంజనేయులు, భాస్కర్, జితెందర్‌రెడ్డి, కృష్ణ, బాల్‌రాజు, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, రవి, సురేందర్, శివకుమార్‌లు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి
**-ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ పార్థసారథి**



డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్‌సింగ్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

**షాద్‌నగర్, జూన్ 6, ప్రభాతవార్త:**
ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కిషన్‌నగర్, గుండ్లకుంట, తిమ్మాజీపల్లి గ్రామాల్లో రెవెన్యూసదస్సులు నిర్వహించారు. మండల తహసీల్దార్ పార్థసారధి, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్‌సింగ్ ఆధ్వర్యంలో వేర్వేరు గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూసదస్సులకు పలువురుప్రజలు హాజరై తమ సమస్యలను అధికారులకు తెలియజేశారు. మండలపరిధిలోని కడియాలకుంటతండాలో భూభారతి రెవెన్యూ సదస్సులో పలు సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చారు. గ్రామంలోని సర్వే నెంబర్లు 887, 889, 890, 11, 13, 14, 15, 4 లలో గతంలో రైతుల పట్టా భూమిగా ఉండేదని, తర్వాత కాలంలో రెవెన్యూ అధికారులు సీలింగ్ భూమిగా మార్చారని రైతులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్‌తో కలిసి డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ సింగ్‌కు విన్నవించారు. ఈవిషయంపై విచారణ చేస్తామని ఆనంద్‌సింగ్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామరైతులు, కార్మికులు, రైతులు, సేవ్యనాయక్, తావుసింగ్, సందీప్, రాజు, రమేష్, గోపి, రవీందర్, జగన్ పాల్గొన్నారు.

## రెహమాన్‌పై అక్రమకేసులు ఎత్తివేయాలి
**-కార్మిక సంక్షేమసంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్**

**షాద్‌నగర్, జూన్ 6, ప్రభాతవార్త:**
జనంసాక్షి ఎడిటర్ రెహమాన్‌పై పోలీసులు కేసు నమోదు చేయడాన్ని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ శుక్రవారం విడుదల చేసిన ఓపత్రికలో ఖండించారు. జోగులాంబ గద్వాలజిల్లా పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా రైతులు నిరసన చేస్తుండగా, జనంసాక్షి పత్రిక సంపాదకుడు, జర్నలిస్టు రెహమాన్ అక్కడ ప్రత్యక్షంగా లేకపోయినా ఆయనను ఎ2గా చేరుస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేయడం సమంజసం కాదని అన్నారు. రెహమాన్‌పై పెట్టినకేసును ఉపసంహరించుకోవాలని పినపాక ప్రభాకర్ డిమాండ్ చేశారు.

## మండలంలో నేడు ఎమ్మెల్యే పర్యటన
**-కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం**

**కేశంపేట, జూన్ 6, ప్రభాతవార్త:**
కేశంపేట మండలపరిధిలోని పాపిరెడ్డిగూడగ్రామంలో శనివారం ఉదయం 9 గంటలకు మైత్రి యువజనసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే పీర్లపల్లి శంకర్ ప్రారంభించనున్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మండలపరిధిలోని కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు, గ్రామకమిటీల అధ్యక్షులు, మాజీసర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, యువజనసంఘాల సభ్యులు అధికసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు వీరేశం కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## భూసమస్యలపై దరఖాస్తు చేయండి

**ఘట్‌కేసర్, జూన్ 6, ప్రభాతవార్త:**
భూసమస్యలు ఉంటే రైతులు దరఖాస్తు కోవాలని ఘట్‌కేసర్ తహసీల్దార్ డిఎస్.రజిని అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్ పాత గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం రెవెన్యూసదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె రైతుల నుంచి పెండింగ్ విరాసత్, మ్యుటేషన్, పిఓబి నుంచి తొలగింపు, వారసత్వమార్పిడి తదితర భూసమస్యలపై 24 వరకు వినతులు స్వీకరించారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ భూసమస్యలపై వినతిపత్రం అందజేశారు. సీనియర్ అసిస్టెంట్ ఆదిత్య, గిర్దావర్ కావ్య, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ వార్డుసభ్యులు కంచర్ల వెంకట్‌రెడ్డి, జంగయ్య, నాగరాజు, నాయకులు కావాడి వేమనరెడ్డి, సందీప్‌రెడ్డి, చిన్నయాదవ్, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం
**-కాంగ్రెస్‌పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్**



లబ్దిదారులకు మంజూరుపత్రాలను అందజేస్తున్న మల్లేష్‌యాదవ్

**కేశంపేట, జూన్ 6, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేదప్రజల సొంత ఇంటి కల సాకారమైందని కాంగ్రెస్‌పార్టీ చింతకుంటపల్లి గ్రామకమిటీ అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్ అన్నారు. శుక్రవారం కేశంపేట మండలపరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినా లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా మల్లేష్‌యాదవ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఇల్లులేక అష్టకష్టాలు పడుతున్న నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కృషితో రాష్ట్రంలో పేద ప్రజల సొంతింటికల సాకారం అయిందని అన్నారు. పేదప్రజల సొంత ఇంటి కల సాకారం అయ్యేందుకు కృషిచేసిన షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్‌కు, మాగ్రామానికి ఇల్లు వచ్చేందుకు కృషిచేసిన మల్లేష్‌యాదవ్‌కు గ్రామస్థులు, ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, మాజీ ఉప సర్పంచ్ పద్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, ఆలుగడ్డ మల్లేష్, రాజు, నరేష్, రమేష్, రఘు, కృష్ణయ్యగౌడ్, కొండల్‌గౌడ్, గ్రామస్థులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడి బయట ఉన్న విద్యార్థులను బడిలో చేర్పించాలి
**-మండల విద్యాధికారి చంద్రప్ప**




బడిబాట కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి చంద్రప్ప

**కోట్‌పల్లి, జూన్ 6, ప్రభాతవార్త:**
బడి బయట ఉన్న విద్యార్థులను బడిలో చేర్పించాలని మండల విద్యాధికారి చంద్రప్ప అన్నారు. శుక్రవారం కోట్‌పల్లి మండలకేంద్రంలో పంచాయతీ కార్యాలయం ముందు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో సహజసిద్ధమైన వాతావరణం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోట్‌బుక్స్, సన్నబియ్యంతో మధ్యాహ్నభోజనం, సైన్స్ ప్రయోగశాల, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం అన్ని వసతులు ప్రభుత్వ పాఠశాలలో కల్పించడం జరుగుతుందన్నారు. అమ్మాయిలకు కరాటే క్లాసులు, కెరియర్ గైడెన్స్, విద్యార్థులకు స్కాలర్‌షిప్, సౌకర్యం, విజ్ఞానయాత్రలు, క్షేత్ర పర్యటన కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన తరగతిగదిలో ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన వెనుకబడిన విద్యార్థు లకు ప్రత్యేక వ్యక్తిగత శ్రద్ధ మనోవికాసాభివృద్ధి వంటివి సాంస్కృతిక కార్య క్రమాలు ఆటలు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేవిధంగా తల్లిదండ్రులు చొరవతీసుకోవాలని పేర్కొన్నారు, ఈకార్య క్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ డ్యానియేల్, ఎంపిఓ సురేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనంత రాజిరెడ్డి, ఉపాధ్యాయులు యాదవరెడ్డి, శివప్రసాద్, లక్ష్మణ్. వెంకటేష్, తిరుమలయ్య, ఫాతిమాబేగం, అంగన్‌వాడీ టీచర్లు సుహాసిని, జ్యోతి, నక్కల బందయ్య, సంగయ్య, చిత్ర చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యలకు పరిష్కార వేదిక రెవెన్యూ సదస్సులు

**-చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సున్నపు వసంతం**



రెవెన్యూ సదస్సులో దరఖాస్తులను స్వీకరిస్తున్న తహసీల్దార్ క్రిష్ణా, నాయకులు వసంతం, క్రిష్ణారెడ్డి

**చేవెళ్ల, జూన్ 6, ప్రభాతవార్త:**
భూసమస్యలకు చక్కటి పరిష్కార వేదిక రెవెన్యూ సదస్సులని, రెవెన్యూ సదస్సులల్లోనే మొత్తం భూసమస్యలు పరిష్కారం అవుతాయని చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సున్నపు వసంతం వెల్లడించారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంముందు రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈసందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సున్నపు వసంతం మాట్లాడుతూ భూసమస్యల దరఖాస్తులను స్వయంగా తహసీల్దార్ క్రిష్ణా తీసుకుని పరిష్కరించడం జరుగుతుందని, గ్రామాల్లోకి వచ్చి సమస్యలను పరిష్కరించడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమన్నారు. ప్రజలు అప్రమత్తమై రెవెన్యూ సదస్సులల్లో తమసమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. సమస్యలను స్పష్టంగాతెలిపితే వెంటనే పరిష్కారం చేసేందుకు వీలుంటుందన్నారు. వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సాధ్యమైనంతవరకు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా, ఆర్ఐ పవన్, సీనియర్ అసిస్టెంట్ దుర్గేష్, భూభారతి ఆపరేటర్ హరిష్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జెఎల్ఆర్, చేవెళ్ల మండల సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, ప్రభులింగం, జనార్దన్, చేవెళ్ల సహకారసంఘం డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మార్కెట్‌కమిటీడైరెక్టర్ మల్లేష్, ఇబ్రహీంపల్లి మాజీ వార్డుమెంబర్ రవీందర్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, జగన్ గౌడ్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కళాశాలలో మొక్కలు నాటిన పోలీసులు



మొక్కలు నాటుతున్న పోలీసు కళాశాల ప్రిన్సిపల్ మధుకర్‌స్వామి

**మేడ్చల్, జూన్ 6, ప్రభాతవార్త:**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మండల పరిధి కండ్లకోయలోని పోలీస్ కళాశాల ప్రాంగణంలో వెయ్యి మొక్కలు నాటారు. లయన్స్ క్లబ్ సహకారంతో చేపట్టిన ఈకార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్, పోలీస్ సూపరింటెండెంట్ మధుకర్ స్వామి మొక్కలు నాటి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కళాశాల పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుతో ప్రతి రైతుకు మేలు
**-మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్**

**మొయినాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:**
ఈనెల 3వ తేది నుండి గ్రామాల్లో నూతన రెవెన్యూ చట్టం భూభారతిని రైతుల్లో అవగాహనతోపాటు, ఎన్నో ఏళ్ళుగా రైతులకు ఉన్నటువంటి భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల వల్ల ఎంతగానో మేలు జరుగుతుందని, మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోనిచిన్నమంగళారం, చాకలిగూడగ్రామాల్లో రెవెన్యూసదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్వో గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుతో రైతులకు ఎంతగానో మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరు రెవెన్యూ వ్యవస్థ మీ గ్రామాలకు వచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం చిన్నమంగళారం, చాకలిగూడగ్రామాల్లో రైతులనుండి వచ్చినటువంటి దరఖాస్తులను వివరించారు. చిన్నమంగళారం మెత్తం 52 దరఖాస్తులను స్వీకరించినట్లు, మిస్సింగ్ సర్వే 14, పెండింగ్ ముటేషన్ 8, డిఎస్ పెండింగ్ 4, ప్రోబిడెడ్ 14, సక్షెషన్ 5, ఎక్స్‌టెంట్ 1, ఇతరములు 6 దరఖాస్తులు స్వీకరించారు. నయాబ్ తహసీల్దార్ వినోద్ అధ్యక్షతన మిస్సింగ్ సర్వే 2, పెండింగ్ ముటేషన్ 1, డిఎస్ పెండింగ్ 2 ఎక్స్‌టెంట్ 5, ఇతరములు 8 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.

## ఈ నెల 12నుంచి ఓపెన్ స్కూల్‌కు అడ్మిషన్

**తలకొండపల్లి, జూన్ 6, ప్రభాతవార్త:**
తలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ ఈ నెల 12నుంచి అడ్మిషన్ ప్రారంభమవుతున్నట్లు ఓపెన్ స్కూల్ ఇన్చార్జి విష్ణు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదివే విద్యార్థుల కోసం ఈ నెల 12నుంచి ఆగస్టు 12వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తామని ఓపెన్ స్కూల్లో చదివే విద్యార్థులు ఇంట్రెస్ట్ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు తలకొండపల్లి మండల కేంద్రంలోని ఓపెన్ స్కూల్ ఇన్చార్జి విష్ణు నెంబర్ 9441477877ను సంప్రతించాలని ఆయన కోరారు.

## టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో బడిబాట



టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

**తలకొండపల్లి, జూన్ 5, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నూతనంగా బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రాములయ్య తెలిపారు. గురువారం తలకొండపల్లిమండల పరిధిలోని చుక్కాపూర్, తలకొండపల్లి గ్రామాల్లో టిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈసందర్భంగా రాములయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య వ్యాపార వస్తువుగా విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో సాగుతున్న క్రమంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే దృక్పథంతో ఈబడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వపాఠశాలలను బలోపేతంచేసి అధికవిద్యార్థులను ప్రభుత్వపాఠశాలలో చేర్చే విధంగా ప్రభుత్వపాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లుగా విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసేందుకే ఈకార్యక్రమాన్ని జూన్ 1నుంచి నిర్వహిస్తున్నామన్నారు. మన ఊరిబడిలోనే విద్యార్థులను చేర్పించాలనే నినాదంతో ఈకార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బుగ్గ రాములు, మండల ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, మహేశ్వరంమండలం అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి ఆంజనేయులు కర్తల్ మండల నాయకులు నరసింహమూర్తితోపాటు టిఎస్ యుటిఎఫ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పట్టభద్రుల దినోత్సవం




విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న అంజయ్య, రమణారెడ్డి

**ఘట్‌కేసర్, జూన్ 6, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి ఫార్మసీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కామినేని అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రిసెర్చ్ సెంటర్ మెడికల్ సూపరింటెడెంట్ డాక్టర్ కనుసాలీ అంజయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈసందర్భంగా ఫార్మసీ పూర్తిచేసిన విద్యార్థులకు ఆయన చేతులమీదుగా పట్టాలను ప్రదానం చేశారు. సమాజంలో ఫార్మాసిస్టులకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆరోగ్యరంగ అభివృద్దిలో వారు కీలకపాత్ర వహిస్తున్నారని తెలిపారు. కొత్త ఔషధాల రూపకల్పనలో అత్యధిక ప్రాధాన్యత ఉందని ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లో ఆరోగ్యసంరక్షణ, సురక్షిత తనిఖీలు పరిపాలన, డేటాసేకరణ వంటి విభాగాల్లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో సంస్కృతి సంస్థల చైర్మన్ ఎవి.రమణారెడ్డి, డైరక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్‌రెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కొండ శ్రవణ్‌కుమార్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఘట్‌కేసర్, జూన్ 6, ప్రభాతవార్త:**
ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ ఎదులాబాద్ రోడ్డులో శుక్రవారం నూతనంగా ఏర్పాటుచేసిన అమృతసాయి ఆసుపత్రిని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లు ఆమెను శాలువాతో సన్మానించారు. వైద్యులు వెంకటేష్, రజని, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, అభిలాష్, సాయి తదితరులు పాల్గొన్నారు.